www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
శుక్రవారం
27 జూన్ 2025

**విలేఖరులు కావలెను**




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003







# గంజాయి మొక్క మొలవొద్దు

## సీఎం రేవంత్ రెడ్డి

- 'రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వినియోగానికి చోటివ్వం
- 'ఉద్యమాల గడ్డ తెలంగాణ డ్రగ్స్, గంజాయి మహమ్మారికి అడ్డాగా మారొద్దు
- 'ఒక మొక్క గంజాయి మెలిచినా ఇట్టే కనిపెడతాం
- 'ఇక పై నిరంతరం ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ ఫోర్స్‌మెంట్ (ఈగల్) నిఘా
- 'కాలేజీల్లో డ్రగ్స ఆనవాళ్లు దొరికితే ఆ యాజమాన్యాలపైన కూడా కేసులు
- 'తల్లిదండ్రులు, యాజమాన్యాలు, అధ్యాపకులు విద్యార్థుల నడవడికను గమనించాలి
- 'డ్రగ్స్ నియంత్రణపై పాఠశాలలు, కాలేజీల యాజమాన్యాలతో నార్కోటిక్స్ బ్యూరో భేటీ కావాలి

**కలంజ్యోతి, హైదరాబాద్ :**
డ్రగ్స్‌తో ఎవరైనా తెలంగాణలో కాలు పెట్టాలంటే వందసార్లు ఆలోచించేలా చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఒక గడ్డి పరకైనా రాష్ట్రంలో అడుగుపెట్టినా వెన్ను విరుస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలోని 1కోటి 50 లక్షల ఎకరాల్లో ఒక్క గంజాయి మొక్క మొలవొద్దన్నారు. రాష్ట్రంలో ఒక మొక్క గంజాయి మెలిచినా ఇట్టే కనిపెట్టే 'ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ ఫోర్స్‌మెంట్ (ఈగల్)'ను ఏర్పాటు చేసినట్టు ప్రకటించారు. రాష్ట్రంలో ఏ మూల ఒక్క గంజాయి మొక్క మొలిచినా ఈగల్ (గద్ద)ఇట్టే పట్టేస్తుందన్నారు. ఈ గద్ద ఈరోజు నుంచే పని చేస్తుందన్నారు. ఐటీ హబ్‌గా, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ గంజాయి, డ్రగ్స హబ్‌గా మారితే మనమంతా విఫలమైనట్టేనన్నారు. ఆరోగ్యకరమైన, మాదక ద్రవ్య రహిత తెలంగాణను నిర్మించుకోవడంలో ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. 'అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం' పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదిక ప్రాంగణంలో డ్రగ్స నియంత్రణపై తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో, తెలంగాణ వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, లింగమార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ సంయుక్తంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సీఎం కీలక అంశాలు ప్రస్తావించారు. రాష్ట్రంలో గతంలో ఉద్యమాలకు వేదికలుగా ఉన్న కాలేజీలు, యూనివర్సిటీలు గంజాయి, మాదక ద్రవ్యాలకు వేదిక అయితే అది అందరికీ అవమానకరమన్నారు. చాలా మంది యువకులు డ్రగ్స్ బారిన పడి బలవుతున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్

మిగతా 2 లో



# బోనమెత్తిన గోల్కొండ

- ఆషాఢ బోనాలు షురు
- భాగ్యనగరంలో మొదలైన సందడి
- ప్రభుత్వం తరపున అమ్మవారికి బోనం
- హాజరైన మంత్రులు
- అమ్మవారికి బోనం సమర్పించిన ఎంపీ ఈటల, కవిత

**కలంజ్యోతి, హైదరాబాద్:** నగరంలో ఆషాఢ మాస బోనాల సందడి ప్రారంభం అయింది. గురువారం ఆషాఢ మాసం ప్రారంభం కావడంతో నగరంలోని ఆలయాల్లో భక్తుల రద్దీ కనిపిస్తుంది. గురువారం గోల్కొండ జగదాంబిక ఆలయం నుంచి బోనాల సంబరాలు మొదలయ్యాయి. ఆడపడుచులు బోనాలను అమ్మవారికి సమర్పించి.. తమను సల్లంగా చూడమని వేడుకున్నారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారు, ఎల్లమ్మ తల్లికి ఎంపీ

మిగతా 2 లో



# బోనమెత్తిన గోల్కొండ

మొదటిపేజీ తరువాయి



ఈటల రాజేందర్ కూడా గోల్కొండ జగదాంబిక ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ ఈటల తెలంగాణ వాసులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా కలిసిమెలిసి ప్రశాంతంగా జీవించే భాగ్యం కలగాలని.. జాతరను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని కోరారు. నెల రోజుల పాటు హైదరాబాద్ నగరంలో బోనాల సందడి కొనసాగుతుంది. జులై 13వ తేదీన సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళీ ఆలయంలో బోనాలు ప్రారంభం కానున్నాయి.

**ప్రభుత్వం తరపున మంత్రులు**

హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. భుత్వం పక్షాన వేదమంత్రాల నడుమ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

---

# మెడికల్ రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల

## రూ. 180.30 కోట్ల రిలీజ్ చేసిన ఆర్థిక శాఖ



**కలంజ్యోతి, హైదరాబాద్ :** రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.180.30 కోట్లు విడుదల చేస్తూ ఆర్థిక శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. పెండింగ్ బకాయిలను విడుదలతో ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు, లెక్కకు మించిన సంక్షేమ పథకాలు మరో వైపు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులకు ప్రాధాన్యత ఇస్తూ బాకాయి నిధులను విడుదల చేసినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

# గంజాయి మొక్క మొలవొద్దు

మొదటిపేజీ తరువాయి

నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. పాఠశాల, కాలేజీల్లో ఎక్కడైనా దీనికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో విద్యార్థులను స్కూళ్లు, కాలేజీల్లో చేర్పిస్తుంటే యాజమాన్యాలు, అధ్యాపకులు కేవలం చదువు చెబితే చాలన్నట్టు భావించడం సరికాదని హితవు పలికారు. వాటిని నియంత్రించడంలో యాజమాన్యాలకు కూడా బాధ్యత ఉంటుందన్నారు. కాలేజీల్లో డ్రగ్స్ ఆనవాళ్లు దొరికితే ఇక నుంచి వాటి యాజమాన్యాలపైన కూడా కేసులు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. యాజమాన్యాలు, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థుల నడవడికను కూడా గమనించాల్సిందేనన్నారు. డ్రగ్స్ నియంత్రణపై పాఠశాలలు, కాలేజీల యాజమాన్యాలతో ఒక సమావేశం నిర్వహించాలని నార్కోటిక్స్ బ్యూరో అధికారులను సీఎం ఆదేశించారు. 140 కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో యువత 68 శాతం ఉందన్నారు. ఐటీతో సహా అన్ని రంగాల్లో దేశం ముందుకు వెళుతుంటే దెబ్బతీయడానికి, దేశాన్ని నిర్వీర్యం చేయడానికి ఇలాంటి డ్రగ్స్ మహమ్మారితో యువతను బలిగొనే కుట్రలు జరుగుతున్నాయని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రక్షణలో ముందు వరుసలో నిలుచున్న పంజాబ్, హరియాణా లాంటి రాష్ట్రాల్లో డ్రగ్స్ బారిన పడి యువత నిర్వీర్యమైపోతోందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో సహా కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ మాదక ద్రవ్యాల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సినీనటులు రామ్ చరణ్, విజయ్ దేవరకొండ, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, హోం సెక్రెటరీ రవి గుప్తా, తెలంగాణ డీజీపీ జితేందర్, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్యాతో పాటు అధికారులు, యువతీ యువకులు పాల్గొన్నారు.



---

# ప్రమాదంలో 'జూరాల'





- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
- **రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంతో సాగు ప్రాజెక్టుల అధోగతి**

**కలంజ్యోతి, హైదరాబాద్:** జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాలేదన్నారు. ఫలితంగా జూరాల ప్రాజెక్టు డేంజర్ లో పడిందని మండిపడ్డారు. జూరాల గేట్ రోప్ తెగిన విషయంపై గురువారం ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రతి ఏటా వరద వస్తుందని తెలిసినా రేవంత్ సర్కార్ స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించలేదని ఆరోపించారు. ఎగువ నుంచి జూరాలకు వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇకనైనా మొద్దు నిద్ర వీడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసమర్థతతో ఇప్పటికే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది నిండి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని విమర్శించారు. పెద్ద వాగుకు గండి పడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయన్నారు. వట్టెం పంప్ హౌస్ ముంపు, సుంకిశాల రిటైనింగ్ వాల్ కుప్పకూలి రూ.వందల కోట్ల నష్టం సంభవించిందన్నారు. తాజాగా జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతో పాటు ఇతర గేట్ల రోప్ లు బలహీనంగా ఉండడం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాలను అప్రమత్తం చేయడంతో పాటు ఎగువ నుంచి వస్తున్న ఇన్ ఫ్లో ను ఎప్పటికప్పుడూ అంచనా వేస్తూ జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ చేశారు.



# ఎంపీ రఘునందన్ రావుకు భద్రత

## 'మావో'ల నుంచి బెదిరింపు కాల్ నేపథ్యంలో నిర్ణయం

**కలంజ్యోతి, హైదరాబాద్ :** రాష్ట్ర పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు సెక్యూరిటీ పెంచాలని నిర్ణయించింది. ఇటీవల రఘునందన్‌కు మావోయిస్టుల బెదిరింపు కాల్ వచ్చిన నేపథ్యంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆయనకు భద్రత అవసరమని నిర్ధారణకు వచ్చారు. దీంతో ఇకపై రఘునందన్ పర్యటనలో సాయుధ పోలీసులతో ఎస్కార్ట్ పెట్టాలని డీజీపీ జితేందర్ గురువారం ఆదేశాలు జారీ చేశారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

- యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలి,
- విద్యాసంస్థలలో డ్రగ్స్ నిరోధక చర్యలు బలోపేతం చేయాలి





**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** మత్తు పదార్థాలు జీవన నాశనానికి దారితీస్తాయి, విద్యార్థులు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్, జిల్లా ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్ వైభవ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ, సంయుక్త ఆధ్వర్యంలో "అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా గురువారం, జెడ్. పి. హెచ్. ఎస్. బాలుర పాఠశాల క్రీడా ప్రాంగణం నాగర్ కర్నూల్ నందు ప్రారంభించి గవర్నమెంట్ హాస్పిటల్, అంబేద్కర్ కూడలి వరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ.డి.రమాకాంత్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి.నసీం సుల్తానా, ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్ వైభవ్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జెండా ఊపి ప్రారంభించారు.





# సీసీ రోడ్డు పనులు పరిశీలించిన శ్రీశైలంగౌడ్

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** గాజులరామారం పరిధిలో సుభాష్ చంద్రబోస్ నగర్ ఎ లో కాలనీవాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గణేష్ టెంపుల్ నుండి చిల్లా వరకు, బస్వరాజ్ ఇంటి నుండి చాన్ ఇంటివరకు, శ్రీను ఇంటి నుండి చిల్లావరకు, ట్రాన్స్ఫార్మర్ నుండి చంద్రగిరి బార్డర్ వరకు 38 లక్షలతో సీసీ రోడ్లు సాంక్షన్ అయినందున ఆయా బస్తిలను పరిశీలించారు.. అనంతరం బస్తివాసుల సమస్యను సత్వరగా పరిష్కారించినందుకు కూన శ్రీశైలం గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి సుభాష్ చంద్రబోస్ నగర్ ఎ లో కాలనీవాసులు రోడ్ల సమస్యతో ఇబ్బందిపడిన ఎ నాయకుడు పట్టించుకునే పాపానపోలే ఈ సమస్య నా దృష్టికి రాగానే సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. ప్రభుత్వలు ఎన్ని మారిన కుత్బుల్లాపూర్ ప్రజల నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అని గుర్తుచేసిన కాలానివాసుల అభిమానాన్ని మర్చిపోలేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో బలరాం, జహంగీర్ భాయ్, పద్మా,గుమస్తా మధు, అభేద్, గట్టయ్య, డేవిడ్ రాజు, నాగరాజు, జర్జ్, రఘువీర్ రెడ్డి, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు...

# డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు

## మాదకద్రవ్యాల పై వ్యతిరేకంగా కాలేజ్ విద్యార్థులు ర్యాలీ





**కలం జ్యోతి , మల్యాల :** ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థులు అంతర్జాతీయ మాదకద్రవ్యాల, దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్ యంత్రాంగం తరపున కాలేజ్ నుండి బ్లాక్ ఆఫీస్ వద్దకు " డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు " అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీలోకాలేజీ ప్రిన్సిపాల్, సీఐ నీలం రవి , ఎస్సై నరేష్ కుమార్ , ఏఎస్ఐ రామకృష్ణారావు , లెక్చరర్స్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## మంగాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కృష్ణ గౌడ్



**కలం జ్యోతి నర్సాపూర్ :** 29వ తారీకు సాయి కృష్ణ గార్డెన్లో జరగబోయే జాబ్ మేళా ను కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ జాబ్ మేళా కార్యక్రమానికి పరిశ్రమ ప్రతినిధులు టెక్ మహేంద్ర అరబిందో పెట్రో పలు పరిశ్రమ ప్రతినిధులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు ఈ జాబ్ మేళా కార్యక్రమానికి కథనురా మండలం నుండి యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కృష్ణ గౌడ్ తెలిపారు ఈ జాబ్ మేళా కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజు రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు




# యువత మత్తుకు బానిస కావద్దు

## నాగర్ కర్నూల్ ఎస్పీ

**కలం జ్యోతి , నాగర్ కర్నూల్:** మత్తుతో యువత, విద్యార్థులు తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని నాగర్కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ సూచించారు. బుధవారం పాలెంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ కనకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న జర్నలిస్టుల రిలే దీక్షలు

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**కలం జ్యోతి , నాగర్ కర్నూల్:** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షకు హాజరైన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా ఇన్చార్జి సి కళ్యాణ్ మరియు జిల్లా కోశాధికారి బి దాస్ మరియు కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య తాలూకా కమిటీ నాయకులు మండల కమిటీ నాయకులు ఈ దీక్షా శిబిరంలో పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### సీఐ రఘువీర్ రెడ్డి

**కలంజ్యోతి, నాగారం:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని నాగారం సర్కిల్ సీఐ రఘువీర్ రెడ్డి అని అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనలో ర్యాలీ నిర్వహించి మానవహారంతో ప్రతిజ్ఞ చేసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు మండల పరిధిలో అన్ని గ్రామాలలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. యువత విద్యార్థులు బాలలు రేపటి దేశ భవిష్యత్తు అని మీలాంటి యువత మాదకద్రవ్యాల బారిన పడి భవిష్యత్తుని అంధకారం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల మన యొక్క నాడీ వ్యవస్థ మన ఆధీనంలో ఉండదు అని తద్వారా శక్తి నిర్వీర్యం అవుతుందని ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హరి కిషోర్ ఎంపీడీవో మారయ్య డాక్టర్ నాగరాజు ఎస్సై ఐలయ్య ప్రిన్సిపాల్ చంద్రబాబు పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

కలం జ్యోతి నర్సంపేట: స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దూడేలా సిద్దు మాట్లాడుతూ తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాల నర్సంపేట పాఠశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై, వాటి వాడకం వల్ల జరిగే నష్టాలపై అలాగే జరిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం జరిగింది మరియు విద్యార్థులచే మాదకద్రవ్యాల నిరోధకంపై అవగాహన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చలపతి , కుమారస్వామి, సమ్మునాయక్, మల్లికార్జున్ , జన్ను శ్రీనాథ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఓయూ పరిధిలో ఎండీహెచ్ఎం పరీక్షా ఫీజు స్వీకరణ

**ఉస్మానియా యూనివర్సిటీ :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎండీహెచ్ఎం రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్ష ఫీజును వచ్చే నెల 1వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలని సూచించారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

### పాల్గొన్నకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కలం జ్యోతి కుత్బుల్లాపూర్ :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని పలువురు పేదలకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/ , ల ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) ని మంజూరు చేయించి. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 129 డివిజన్ సూరారం వాసులు కె . సయమ్మా 60,000/ రూ , తొండం పోచమ్మ రూ 30,000/, 130 డివిజన్ సుభాష్ నగర్ వాసులు ఎర్రవెల్లి సంజీవ్ రెడ్డి రూ 60,000/, సోమన్నగారి సాకేత్ రెడ్డి రూ 29,000/, కొంపల్లి మున్సిపాలిటీ వంకాయల కోమల దేవి రూ 25,000/, 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ ఎల్లమ్మ రూ 60,000/ CMRFమంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బాధపడుతున్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ పల కృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పందరి రావు, సంతోష్ ముదిరాజ్, ఎండి లాయక్, ఎండి అంజాద్, సయ్యద్ షఫీ, సురేందర్ రెడ్డి, ఎండి గఫ్ఫార్, అజయ్, తులసి రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు

- సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్
- ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్



**కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం :** బంజారా జాతి సమస్యలను పరిష్కరించాలనీ ఈనెల 28,29 తేదీలలో హైదరాబాద్ లోని డాన్ బాస్కో హాల్ ప్రగతి నగర్ రామంతపూర్ లో సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక,రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, టిజి టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ పిలుపునిచ్చారు.దీనిలో భాగంగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, టిజి టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన జాతి కోల్పోతున్న సాంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు,బహుజన వర్గాల అభివృద్ధికై సమానత్వం సమన్యాయం అనే నినాదంతో రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన ఉద్యమాలు చేస్తున్నదన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలను పోరాడి సాధించిన రిజర్వేషన్లు ప్రభుత్వ పాలకులు తుంగలో తొక్కుతూన్నారన్నారు. ఇప్పటికైనా బంజారా సమాజం మేల్కొని జీవో నెం 3 విషయంలో ఐక్యంగా పోరాటాలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్,జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్,జిల్లా సహాయ కార్యదర్శి జరుపల లాలు నాయక్, జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్,అనిల్ నాయక్, కుమార్ నాయక్,శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు లక్ష్యసాధన వైపు దృష్టి పెట్టాలి





- మత్తు పదార్థాల జోలికి పోవద్దు
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కలం జ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం :** మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో వేపలగడ్డ నందు గల ధన్వంతరీ ఫార్మసీ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ యువత విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని అన్నారు.డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు.విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని నిషేధిత గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు యువత ఆకర్షితులు కావద్దని అన్నారు. గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానిని అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం చెడు స్నేహితులు సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, సుజాతనగర్ ఎస్సై రమాదేవి, కళాశాల ఛైర్మన్ అరికెల భాస్కర్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు గురించి అవగాహన కల్పించాలి

## సఖీ రమాదేవి




**కలం జ్యోతి న్యూస్, భద్రాది కొత్తగూడెం జిల్లా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మదకద్రవ్యల వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఆవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సఖీ ఉమెన్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ డ్రగ్స్ గురించి పాఠశాల్లో పిల్లలకు పూర్తి స్థాయిలో ఆవగాహన కల్పించాలని అన్నారు,ఈ మాదక ద్రవ్యాలు బాధితులు ఈ మధ్య కాలంలో ఎక్కువగా మైనర్ పిల్లలే ఉంటున్నారని, ఆభం శుభం తెలియని పసి పిల్లలకు చాక్లెట్ల రూపంలో ఈ డ్రగ్స్ కు అలవాటు చేస్తూన్నరని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు భాధ్యతగా ప్రతి బిడ్డపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ద్వారా పిల్లలను ఈ మాదకద్రవ్యాలు బారీ నుండి కాపాడుకునేందుకు ఆవకాశం ఉంటుందని తెలిపారు.సమాజంలో ఈ మాదకద్రవ్యాలు బాధితులను గుర్తిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు.మాదకద్రవ్యాలు బాధితులకు రిహబిలేషన్ సెంటర్లో పూర్తి స్థాయిలో చికిత్సలు అందించి వారిని తిరిగి సామాన్య స్థితిలో తెచ్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు ఎన్నో సదుపాయాలు కల్పించాయని తెలియ చేశారు. మాదకద్రవ్యాలు భాదిత కుటుంబలు భయపడాల్సిన అవసరం లేదని,భాదితులకు మనోధైర్యం ఇచ్చి రిహబిలేషన్ సెంటర్లో చేర్చాలని,డ్రగ్స్ రహిత భారత దేశాన్ని నిర్మించేందుకు ప్రతి పౌరుడు భాధ్యత గా పని చేయలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్ తులసి,కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు, భోదనేతర సిబ్బంది,విధ్యార్ధిని విధ్యార్ధులు పాల్గొన్నారు.



### ఎన్నికలు ఏవైనా యాదవులకు

# ఎక్కువ సీట్లు ఇవ్వాలి

## యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె కె శేఖర్ యాదవ్

**కలం జ్యోతి కుత్బుల్లాపూర్ :** అఖిల భారత యాదవ మహా సభ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో గురువారం రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె కె శేఖర్ యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులందరూ ఐక్యత ఉండాలి యాదవ జాతి అభివృద్ధికి అందరు తోడ్పడాలి, రాబోయే స్థానిక ఎన్నికల్లో యాదవులకు కురుమలకు సంఖ్యాపరంగా అన్ని పార్టీలు సీట్లు కేటాయించాలని, ఎన్ని రోజులు ఓట్లు మనయి,సీట్లు వాళ్లయి ఇప్పుడు మన సీట్లు మనకు ఇవ్వలి మన ఓట్లు మనమే వేసుకోవాలి. ఇచ్చేంతవరకు పోరాటం చేయాలి యాదవులు విద్యాపరంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. జాతీయ ఉపాధ్యక్షులు బత్తుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గము, 33 జిల్లాల అధ్యక్షులు యాదవ సభ్యులు పాల్గొన్నారు






# సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభకు బంజారా నాయకులు

**కలం జ్యోతి, చెన్నారావుపేట:** హైదరాబాద్ లో జరిగిన సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభకు బయలుదేరిన వరంగల్ జిల్లా సేవలల్ సేన నాయకులుప్రభుత్వాలు మారుతున్న బంజారాలకు అన్యాయం జరుగుతూనే ఉంది అది రాజకీయంగా కావచ్చు ఆర్థికంగా కావచ్చు ఉన్నత రంగాల నిర్మాణంలో కావచ్చు అన్యాయం జరుగుతూనే ఉంది కనుక ఇకనుంచి అయినా మాకు కేటాయించిన రిజర్వేషన్లు కావచ్చు ఉద్యోగాలు కావచ్చు మాకు కంపల్సరిగా వచ్చేవరకు ఈ పోరాటం ఆగదని సేవాలాల్ సేన మహాసభలు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమాలో సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోత్ సంతోష్ నాయక్ జిల్లా నాయకులు మూడు రమేష్ చెన్నారావుపేట మండల అధ్యక్షులు గుగులోత్ రాజేందర్ భూక్యా రాజు బానోత్ సురేష్ తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

Cinema కలంజ్యోతి
శుక్రవారం 27.06.2025



# షోకేస్‌లో బార్బీలా సోనాల్ సొగసు

సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. స్టార్ డమ్ కోసం సుదీర్ఘకాలం పోరాటం సాగించిన కథానాయికల్లో ఈ ముంబై బ్యూటీ పేరు లిస్ట్ లో ఉంది. కానీ స్టార్ డమ్ అనేది ఏ కొందరికో చిక్కే ఆయాచిత వరం. టాలీవుడ్ లో వరుసగా అగ్ర కథానాయకుడు బాలకృష్ణ సినిమాల్లో నటించినా ఆశించినది దక్కలేదు. అటు బాలీవుడ్ లోను కొన్ని యూత్ ఫుల్ లవ్ స్టోరీస్‌లో నటించింది. బంగ్లాదేశ్ స్టార్ హీరో సరసన కూడా సోనాల్ ఓ చిత్రంలో నటించింది. కానీ ఆ సినిమాకి సంబంధించిన తాజా అప్డేట్ రాలేదు. ప్రస్తుతం సోనాల్ తన అభిమానులకు సోషల్ మీడియాల ద్వారా టచ్‌లో ఉంది. నిరంతరం వేడెక్కించే స్పెషల్ ఫోటోషూట్లతో సోనాల్ ఎక్స్ క్లూజివ్ ట్రీటిస్తోంది. అందమైన పసుపు రంగు ఫ్రాక్‌లో సోనాల్ అందచందాలు, మనోహరమైన రూపం కుర్రకారుకు మత్తెక్కిస్తున్నాయి. షోకేస్‌లో బార్బీలా సోనాల్ సొగసు మత్తెక్కిస్తోంది అంటూ అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. "నేను కవర్ కోసం సరైన రూపాన్ని ఎంచుకున్నానా?" అనే ట్యాగ్ లైన్ తో ఈ ఫోటోషూట్ ని షేర్ చేసింది సోనాల్. దీనిని బట్టి ఈ బ్యూటీ ఒక మ్యాగజైన్ కవర్ పేజీ కోసం ఫోటోషూట్ చేసిందని అర్థమవుతోంది. 2022 లో ఎఫ్ 3- ఫన్ అండ్ ఫ్రస్టేషన్, ఘోస్ట్ సినిమాల్లో నటించింది. ఆ తర్వాత ప్రభాస్ ఆదిపురుష్ లో మండోదరి పాత్రలో కనిపించింది. ఇటీవల సోనాల్ కి తెలుగులో అవకాశాలు లేవు. ప్రస్తుతం సోనాల్ తెలుగులో అగ్ర దర్శకనిర్మాతలకు ఫీలర్స్ వదులుతోంది. మరాఠాలోను నటించేందుకు కథలు వింటోందని తెలిసింది. తదుపరి పెద్ద ప్రాజెక్ట్ గురించి ప్రకటన వెలువడాల్సి ఉంది.